www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 4 అక్టోబర్ 2023



అత్తిరాలలో పశు విజ్ఞానబడి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అశోక్ వైద్యులు కె.భాగ్యవతి ఆధ్వర్యంలో మంగళవారం అత్తిరాల దళితవాడలో పశు విజ్ఞానబడి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.విజయ భాస్కర్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి పశువులలో సకాలంలో ఎదకాలం గుర్తించి పశువు ఈనిన మూడు నెలల లోపు ఎద సూది వేయించి కట్టించడం వల్ల ప్రతి 16 నెలలకు ఒక లేగ దూడ చేతికందుతుందని, తద్వారా పాడి రైతుకు లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేస్తున్న సమీకృత దాణాను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహాయ సంచాలకులు డాక్టర్ కె.ప్రతాప్ మాట్లాడుతూ పశువులలో వ్యాధి నిర్ధారణ ద్వారా గొర్రెలు, మేకలలో మరణాల శాతాన్ని తగ్గించవచ్చునని అన్నారు. పరీక్షలకు రాజంపేట పశువైద్యశాలలోని పశువైద్య కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జెవిఒ వరదయ్య, పశు వైద్య సహాయకులు ఏ.విద్యాసాగర్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని తక్షణమే పదవి నుంచి తొలగించాలి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

2021 అక్టోబర్ 3న లఖింపూర్ ఖేరీలో రైతుల హత్యాకాండలో ప్రధాన కుట్ర దారైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా తెనీని తక్షణమే పదవి నుంచి తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా బ్లాక్ డే కార్యక్రమం కిస్తాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బ్లాక్‌డే నిర్వహించారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేస్తున్న చేటును వ్యతిరేకించాలని, లఖింపూర్‌ఖేరీలో రైతుల మృతికి కారణమైన అశీష్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ లఖింపూర్‌ఖేరీ దాడిలో నలుగురు రైతులు చనిపోవడం వెనుక మంత్రి ఆయన కుమారుడు అశీష్ మిశ్రా పాత్ర ఉందని, వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ జరిగిన ఐక్య రైతు ఆందోళనను అణచివేయడానికి బిజెపి పన్నిన కుట్ర అని విమర్శించారు. గత రెండేళ్లలో ప్రధాని మోడీ అజరు మిశ్రాను డిస్మిస్ చేయడం కానీ, రాజీనామా చేయాలని కోరడం గానీ జరగలేదని ఎఫ్‌ఐఆర్‌లో మంత్రి పేరు వున్నప్పటికీ ప్రధాని ఆయనను రక్షిస్తున్నారని ఆరోపించారు. సుప్రీం జోక్యం తర్వాతనే యుపి ప్రభుత్వం అశీష్ మిశ్రాను, ఇతర నిందితులను అదుపులోకి తీసుకుందని, వారితో పాటూ అమాయకులైన రైతులను కూడా అరెస్టు చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య రీతిలో ఉద్యమాలు జరుపుతున్న వారిపై జరిగే అణచివేత, దాడులకు నిరసనగా బ్లాక్‌డే ఎస్‌కెఎం, సంయుక్త వేదికలు పిలుపునిచ్చాయని, ఈ ఉద్యమానికి సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసించాలని పిలుపునిచ్చారు. చారిత్రక రైతు పోరాటం సందర్భంగా రైతులపై పెట్టిన తప్పుడు కేసులను ఇప్పటికైనా ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధరలు అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ రంగంలోని మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి వ్యవసాయ రంగాన్ని నాశనం చేయాలని చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని రైతాంగం అందరికీ ఉన్న వ్యవసాయ రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు లక్షలాది కోట్ల రూపాయలను రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతులకు ఎందుకు చేయవని ప్రశ్నించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోని మోటార్లకు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేటు తెస్తున్న విధానాలను వ్యతిరేకించాలని, అందుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో ప్రజలు మద్దతుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు రమణ, జిల్లా కమిటీ సభ్యులు ఫయాజ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణప్ప, డి.హెచ్.పి.హెచ్ నాయకులు సుధీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న వామపక్ష కార్మిక సంఘాల నాయకులు

ఆటోవాలాకు అండగా ప్రభుత్వం

వైఎస్ఆర్ వాహన మిత్ర సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆటో వాలాకు అండగా వైఎస్ఆర్ వాహన మిత్ర నిలుస్తుందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా రవాణాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి దినేష్ చంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఐదవ విడత వైఎస్ఆర్ వాహన మిత్ర లబ్ధిదారుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు జగన్ ప్రభుత్వం ఇస్తున్న ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం ఇస్తుండడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. వాహన మిత్ర ద్వారా ఐదవ విడతలో రాయచోటి అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా7990 మందికి రూ.7,99,00,000 లబ్ది పొందుతున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులున్నా సిఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారన్నారు. వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం కింద ఆటో డ్రైవర్లకు రూ.10 వేల చొప్పున ఐదు విడతల్లో రూ.50 వేలను ఇప్పటి వరకు అందించారన్నారు. ఆటో, ట్యాక్సీ కార్మికులు ఫిట్ నెస్, బీమా, మరమ్మతుల కోసం, రికార్డుల నిర్వహణ కోసం పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా జగన్ చూసి ఆర్థిక సాయాన్ని ఇస్తున్నారని తెలిపారు. వేలాది మంది ప్రయాణికులను రోజు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తూ గొప్ప సేవ చేస్తున్న ఆటో ,ట్యాక్సీ డ్రైవర్ల అన్నదమ్ముళ్లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆటో స్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆటో వాలాల పట్ల పోలీసులు గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. త్వరలో రాయచోటిలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. ఆటో అసోసియేషన్ అధ్యక్షులు విజయభాస్కర్ మాట్లాడుతూ ఆటో వాలాల సమస్యలపై దయచూపి ఐదేళ్లు వరుసగా వైఎస్ఆర్ వాహన మిత్ర ద్వారా ఆర్థిక సహాయం అందించారన్నారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు అనిల్ కుమార్, సుబ్బరాయుడు, అజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు,మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్,యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఆసీఫ్ అలీఖాన్, గౌస్ ఖాన్, అల్తాఫ్, ఫయాజ్ అహమ్మద్, జయన్న నాయక్, భాస్కర్, జానం రవీంద్ర యాదవ్, అన్నా సలీం, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుళ్లు, పెద్దఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

10లోగా యూనిట్ల తనిఖీ పూర్తిచేయాలి : కలెక్టర్



వివిప్యాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి- రాయచోటి

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఈ నెల10లోగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి మార్కెట్ యార్డులోని ఇవిఓం గోడౌన్‌లో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ పనితీరుపై కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు ఇవిఎం పనితీరును పరిశీలించడానికి బెల్ కంపెనీ నుంచి ఇంజినీర్లు వచ్చారని చెప్పారు. వారి ఆధ్వర్యంలో ఎలాంటి తప్పులు జరగకుండా యాక్సప్టెన్సీ టెస్ట్ పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాకు మొత్తం 4444 బ్యాలెట్ యూనిట్లు (బియూలు), 3950 కంట్రోల్ యూనిట్లు, 4850 వివి ప్యాట్స్ వచ్చాయని పేర్కొన్నారు. ఇందులో ఇప్పటివరకు ఎన్ని యూనిట్లు పరీక్షలు పూర్తి చేశారని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 1440 బియులు, సియూలను పరీక్షించామని రెవెన్యూ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వివి ప్యాట్లను ఈనెల 12 లోపు యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయడానికి ఎన్నికల కమిషన్ గడువు ఇచ్చిందని ఆలోపు వాటి తనిఖీ కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఇవిఎం గోడౌన్ బయట ఫెన్సింగ్ నిర్మాణం, ఇవిఎం సెక్యూరిటీ గార్డ్‌లు ఉండడానికి రూము నిర్మాణం తదితర అంశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, తహశీల్దార్ ప్రేమంత కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కృష్ణమోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల అభ్యంతరాలను నివృత్తి చేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి - రాయచోటి

వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందించిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా 2024 కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మర్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఎన్నికల విభాగం అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు అందించిన అభ్యంతరాలను పెండింగ్ లేకుండా వెంటనే క్లియర్ చేయాలన్నారు. క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ఒకటికి రెండుసార్లు పరిశీలన చేసి తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన పూర్తి చేయాలని, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడూ రాజకీయ పార్టీలకు అందజేయాలన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి మరణించిన, బదిలీ అయినా, ఓట్ల సమస్యలను పరిష్కరించడం గురించి వారికి తెలియజేయాలన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు పునఃపరిశీలన, ఫిర్యాదుల పరిశీలన, ఇవిఎంలయాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ తదితర అన్ని రకాల వివరాలపై రిపోర్టు ఎప్పటికప్పుడూ అందజేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల మార్పు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధన ప్రకారం చేయాల్సి ఉంటుందన్నారు. కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుంచి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ అన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఫామ్ 6, 7, 8 లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా పరిశీలన సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా షిఫ్టెడ్, జంక్ క్యారెక్టర్స్‌కి సంబంధించి పరిశీలన చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్ చేపట్టామన్నారు. జిల్లాకు కొత్తగా ఈవీఎంలు రావడం జరిగిందని, వాటికి సంబంధించి స్కానింగ్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. వివి ప్యాట్స్ పరిశీలన పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులకు ఎప్పటికప్పుడూ అన్ని వివరాలను తెలియజేస్తూ స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ గిరీష

క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి :కలెక్టర్

జిల్లాలో ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి 2024 ఓటర్ జాబితా సంక్షిప్త సవరణ అంశంపై నియోజకవర్గ ఈఆర్‌ఓలు, ఎఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీల నుంచి ఓటర్ జాబితా పై అందిన ఫిర్యాదులలో ఒక్క ఫామ్ కూడా పెండింగ్‌లో ఉంచరాదన్నారు. బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన చేసి వాటి జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఇందులో భాగంగా తంబళ్లపల్లి, మదనపల్లి, పీలేరు, కోడూరు, రాజంపేట, రాయచోటి నియోజకవర్గాలలో వచ్చిన దరఖాస్తులను వందశాతం పరిశీలించిన పూర్తి చేసి జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదనంగా ఏర్పాటైన పోలింగ్ స్టేషన్లను నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేవా అని ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు స్వయంగా పరిశీలించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, నియోజకవర్గాల ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి- రాజంపేట అర్బన్

క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 29, 30 తేదీలలో గోవాలో నిర్వహించిన జాతీయస్థాయి తేక్వాండో పోటీలలో రాజంపేట విద్యుత్ నగర్‌కు చెందిన బి.చిన్నయ్య కుమారుడు సాయి పవన్, సబ్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి చేతులమీదుగా సాయి పవన్‌కు స్వర్ణ పతకం, సర్టిఫికెట్టును అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభించడంతో పాటు విద్య, ఉపాధి నందు క్రీడా కోటా ద్వారా మెరుగైన అవకాశాలు ఉంటాయని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణ విద్య కావడం చేత నేటి యువతీ, యువకులు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం ఆవశ్యమని అన్నారు. జాతీయస్థాయిలో క్రీడాకారుడు పతకం సాధించడం రాజంపేటకే గర్వకారణం అని అన్నారు. ప్రత్యేక శిక్షణ అందించి తర్ఫీదునిచ్చిన ద్రోణాచార్య మార్షల్ అకాడమీ మాస్టర్ బి.సునీల్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అకాడమీ ద్వారా భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి ఉత్తమ క్రీడాకారులను అందించే దిశగా అకాడమీ ప్రయత్నించాలని, ఇందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు, మాస్టర్ బి.సునీల్, ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కార్యదర్శులు వెంకటేశ్వర రాజు, దుర్గయ్య, సంధ్య పాల్గొన్నారు.

క్రీడాకారుడిని అభినందించిన చమర్తి జగన్‌మోహన్ రాజు

జాతీయస్థాయిలో స్వర్ణ పతకం సాధించిన సాయి పవన్‌ను టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్మోహన్ రాజు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ ఆరవ తరగతిలోనే జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు. ఆ స్థాయిలో ప్రత్యేక శిక్షణ అందించిన ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ సునీల్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని, చిన్నతనంలోనే రాజంపేట ప్రాంతం గర్వించే విధంగా పతకం సాధించేందుకు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. రాజంపేట ప్రాంతంలో క్రీడాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి



పాలు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఆకలి తీర్చడంలోనే ఆనందం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ఆకలితో ఉన్న వారికి పిడికెడు అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడంలో ఎంతో ఆనందం ఉంటుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం సాయినారాయణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు పాలు, రొట్టెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ సాయి నారాయణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమంతో పాటు రొట్టెలు, పాలు పంపిణీ చేస్తామని చెప్పారు. మనకున్నంతలో తోటి వారికి సాయం చేయడం ద్వారా జీవితానికి తగిన సార్థకత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో చింతల ఆనంద రెడ్డి, కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, కువైట్ శంకరాచారి, చంద్రశేఖర్, సత్యసాయి సేవా సమితీ సభ్యులు, భక్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

మదనపల్లె అర్బన్ : మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబుకి తోడుగా నిర్వహిస్తున్న మేము సైతం రిలే నిరాహార దీక్షలు మంగళవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వంపై తిరగబడి ప్రజలలో మార్పు తీసుకువస్తున్న వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తూ, కారాగారంలో బందించేవారన్నారు. ఎందరో మహాత్ములు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లారని, మళ్లీ ఇప్పుడు బ్రిటిష్ పాలనను సైతం తలదన్నే విధంగా ఈ జగన్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న వారిపై తప్పుడు కేసులు పెట్టి, ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి స్వసంక్షేమాన్ని చూసుకుంటూ అందలాన్ని ఎక్కుతున్న జగన్ కిందపడే కాలం దగ్గర్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,భవానీ ప్రసాద్,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,మోడెం సిద్ధప్ప, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

'అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె సబ్ జైలులో రిమాండులో ఉన్న టిడిపి మైనార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఖాదర్ ఖాన్, ఇతర నాయకులతో టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ ములాఖత్ అయ్యారు. గడిచిన 25 రోజులుగా రిమాండులో ఉన్న పఠాన్ ఖాదర్‌ఖాన్‌ను మంగళవారం పరామర్శించి అన్నివిధాలుగా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ అధికార వైసిపి కక్ష సాధింపులతో పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. టిడిపి అధినేత ప్రాజెక్టుల సందర్శన యాత్ర చేపట్టి నేటికి రెండు నెలలు గడుస్తోందని, అంగళ్ళు, పుంగనూరు ఘటనల్లో పోలీసులు అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి సంబంధం లేని వారిపై అక్రమ కేసులు బనాయించడం దారుణమని చెప్పారు. నమోదు చేసి రిమాండులో పెట్టారని తెలిపారు. టిడిపి నాయకులపై ఎన్ని కేసులు నమోదు చేసినా ఎవరు భయపడే పరిస్థితి లేదన్నారు. త్వరలోనే అందరూ బయటకు వచ్చేస్తారని పేర్కొన్నారు. కేవలం ఓటమి భయంతోనే వైసిపి టిడిపి నాయకులను లక్ష్యంగా చేసుకొని కేసులతో వారిని బయపెట్టాలని చూస్తే రెట్టింపు ఉత్సాహంతో టిడిపి విజయానికి పార్టీ శ్రేణులు ముందుంటారన్నారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మోడెం నాగరాజు, శ్రీరాములు, ప్రభాకర్, హోటల్ శంకర్ రెడ్డి, మహబూబ్ బాషా, ముద్దుకృష్ణమ నాయుడుతోపాటు పలువురు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్ చినబాబు

వినయ్ కుమార్‌కు గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారం

ప్రజాశక్తి - రాయచోటి

జాతీయస్థాయి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఎక్సలెన్స్ సర్వీస్ పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా అందుకున్న వినయ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణం లోని తెలంగాణ సరస్వతి పరిషత్‌లో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ రాజన్న సిరిసిల్ల వారు ఘనంగా నిర్వహించిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి సందర్భంగా అందుకున్నట్లు తెలిపారు. తను విద్యార్థి దశ నుంచే ఎన్నో విస్తృతస్థాయి సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. గత ఆరేళ్ల నుంచి రక్తదాన శిబిరాలు, వైద్యశిబిరాలు, అన్నదానాలు, అవగాహన సదస్సులు, విద్యార్థులకు రక్త నిర్ధారణ, కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు. నైతిక విలువలను వెలికితీసేందుకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ,వైజ్ఞానిక సదస్సు ,వ్యాసరచన, చిత్రలేఖనం , పాటల పోటీలు , భారతీయ సంప్రదాయాలను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టాను అన్నారు.

రేపు మదనపల్లెలో కాంగ్రెస్ ర్యాలీ


ప్రజాశక్తి - రాయచోటి

మదనపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఈనెల 5న 'సేవ్ ది నేషన్, సేవ్ ది డెమోక్రసీ' నినాదంతో ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ నరేష్ మంగళవారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సేవ్ ది నేషన్, సేవ్ ది డెమోక్రసీ నినాదంతో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీల అమలపై కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అంతటా భారీ ర్యాలీ, భారీ బహిరంగ సభ నిర్వహిస్తుందని చెప్పారు. అ వైసిపి, టిడిపి ప్రత్యేక హోదా గురించి చర్చించకుండా బిజెపికి కొమ్ముకాసి రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి దూరం చేశారని వాపోయారు. భారతీయ జనతా పార్టీ గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం మీద గాని ,ప్రత్యేక హోదా అమలుపై గాని చర్చించకపోవడం గమనార్హం అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గాని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టడంలో విఫలమయ్యారని వాపోయారు. కార్యక్రమంలో రాయచోటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైల్వే కోడూరు అసెంబ్లీ కన్వీనర్ షేక్ అల్లాబకాష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు రాయచోటి చెన్నక్రిష్ణ, చిన్నమండెం మండల అధ్యక్షులు రమణయ్య, మండల అధ్యక్షులు నూరుల్లా పాల్గొన్నారు.

విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 8న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే అఖిల భారత విప్లవ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాజంపేట అధ్యక్షులు పృధ్వి పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ రూపొందించిన వాల్‌పోస్టర్లను మంగళవారం జూనియర్ కళాశాల ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పృధ్వి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో విద్యా రంగ, న్యాయపరమైన ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న 16 విద్యార్థి సంఘాలు కలిసి, మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈనెల 8న వేలాది మంది విద్యార్థులతో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ ప్రదర్శన అనంతరం సభ నిర్వహిస్తారని చెప్పారు. ఈ సభలో వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ప్రజా స్వామిక వాదులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. అనంతరం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించటం జరుగుతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని మొత్తం నిర్వీర్యం చేస్తూ అశాస్త్రీయ భావాలను, మూఢనమ్మకాలను పెంపొందించే నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యా ప్రయివేట్ కాషాయీకరణ వైపు నెట్టివేస్తూ పేదలకు విద్యను దూరంచేసే విధంగా కుట్ర చేస్తోందని తెలిపారు. అసమానతలు లేని సమ సమాజ స్థాపన కోసం శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంగా చేసుకొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడియస్‌యు రాజంపేట పట్టణ నాయకులు సాదిక్, అశోక్, గౌస్ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పిడిఎస్ నాయకులు



విజేతగా నిలిచిన రాజంపేట జట్టు

షటిల్ టోర్నమెంట్ విజేత రాజంపేట

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు రైల్వే కేంద్రంలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ కార్యాలయంలో, ఉమ్మడి కడప జిల్లా ఆధ్వర్యంలో స్మాషర్స్ గ్రూప్ నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నమెంట్ విజేతలుగా రాజంపేటకు చెందిన శంకర్, షావలిలు నిలిచి రూ.6వేలు నగదుతో పాటు విన్నర్స్ ట్రోఫీని అందుకున్నారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్‌లో నందలూరుకు చెందిన న్యాయవాది మోహన్, మస్తాన్లు పోరాడి ఓడి రన్నర్స్ ట్రోఫీతో పాటు రూ.4వేలు నగదును అందుకున్నారు. కోడూరుకు చెందిన మురళి, సూరి తృతీయ బహుమతి రూ.3వేలు షీల్డు దక్కించుకున్నారు. నందలూరుకు చెందిన అఖిల్, ఫరూఖ్ 4వ బహుమతి రూ.1500 రూపాయలతో పాటు షీల్డ్‌ను గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను రైల్వే సీనియర్ మెడికల్ ఆఫీసర్ బచ్చు జయ భాస్కరరావు, కడప సిసిఎస్ ఎస్ఐ శ్రీధర్, లోకో పైలట్ పిఇకె మూర్తి, రైల్వే అధికారి రవిశంకర్‌లు అందించారు. ఈ టోర్నమెంటులో హీరాసింగ్, దినేష్, సాయి, సంతోష్ ,తేజ, అభినవ్, ధర్మ తేజ, ప్రవీణ్, రాఘవ, సుధీర్, జన పాల్గొన్నారు.

11న ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి-కలకడ

ఉరుసు మహోత్సవాన్ని ఈనెల 11వ తేదీ నిర్వహించినట్లు నిర్వాహకులు సిలార్ సాహెబ్ తెలిపారు.సంబేపల్లి మండలం ఎస్‌సోమవారం పంచాయతీ అగ్రహారం దేవళంపేట మధ్యలో ఉన్న సైద్ కరీముల్లా షాహమస్తాన్ దర్గా వద్ద ఉరుసు ఉత్సవం జరుగుతుందన్నారు. ఈనెల 11న గంధం మహోత్సవం, 12న ఉరుసు మహోత్సవం ఉంటుందన్నారు. ముంబయికి చెందిన అన్వర్ జానీ హైద రాబాదుకు చెందిన సఫియా వర్షి వారిచే ఖవ్వాలి కచేరి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలీమ్

కంప్యూటర్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-కలికిరి

కంప్యూటర్ కోర్సులు చేసే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్బుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన కలికిరిలోని ఉర్దూ అకాడమీ కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన శిక్షకులతో మాట్లాడి కంప్యూటర్ శిక్షణ తీరును అడిగి తెలుసుకున్నారు. మూడు నెలల కోర్సు పూర్తి చేసిన వారికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉర్దూ అకాడమీ కేంద్రాలకు హాజరై కంప్యూటర్ శిక్షణ తీసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే కేంద్రంలోని ఫ్యాకల్టీలకు తెలిపి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 కేంద్రాల్లో ఈ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తు కోసం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని, యోగ్యతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు, పథకాలకు వైయస్ ప్రభుత్వం విశిష్ట ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహాయంతో నియోజక వర్గంలో జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి వందలాది మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. ఉర్దూ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఇన్చార్జి నాజియా, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి : ఎఒ

ప్రజాశక్తి - దువ్వూరు

విత్తన విక్రయాలపై అప్రమత్తంగా ఉన్నామని రైతులు లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల వద్దనే రసీదు తీసుకొని విత్తనాలను కొనుగోలు చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని విత్తన దుకాణాల్లో మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు, లూజు విత్తనాలు అమ్ముతున్నారని తెలిస్తే తనిఖీ చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం విత్తనాలు అమ్మాలని డీలర్లను ఆదేశించారు. ఏదైనా రైతు నుంచి ఫిర్యాదు వచ్చినచో విత్తన చట్టం ప్రకారం డీలర్లపైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. జొన్న, మొక్కజొన్న ఇతర పంటల విత్తనోత్పత్తి అంటే క్రాసింగ్ చేయు రైతులు తప్పకుండా ఆయా కంపెనీల ఆర్గనైజర్ నుంచి కంపెనీ అగ్రిమెంట్, బిల్లు పొంది వితనోత్పత్తి పంటలు సాగు చేయాలని ఆయన సూచించారు.

పత్తి సాగుకు రైతుల్లో ఆసక్తి

చాపాడు : మండల పరిధిలో రైతులు పత్తి సాగుకు ఆసక్తి కనబ రుస్తున్నారు. ప్రస్తుత సీజన్‌లో పత్తి సాగుకు రైతులు సమా యత్తమవుతున్నారు. కెసి కాలువకు ఖరీఫ్ సీజన్‌లో నీరు విడుదల కాకపోవడంతో వరి పంటను రైతులు సాగు చేయలేదు. కుందూ నది, బోరుబావుల కింద వరి పంటను రైతులు సాగు చేశారు. కెసి పరిధిలోని రైతులు ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు. గతంలో మినుము, పెసర, జొన్న పంటలను సాగు చేసేవారు. ఈ ఏడాది రైతులు పంటల సాగులో మార్పులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా కూరగాయల సాగు, ఇతర ఆరుతడి పంటలు సాగు చేపడుతున్నారు. ప్రస్తుతం పత్తి పంటకు మంచి గిట్టుబాటు ధర ఉండడంతో రైతులు సాగుకు ముందుకు వస్తున్నారు. చియ్యపాడు, రేపల్లె, భవాని నగర్, జడ్జి గారి కొట్టాలు, బసిరెడ్డిపల్లి గ్రామాల వద్ద పత్తి పంటను రైతులు సాగు చేపడుతున్నారు. దుక్కులు చేపట్టి సాల్లు ఏర్పాటు చేసి విత్తనాలను నాటుతున్నారు. వివిధ రకాల కంపెనీలకు చెందిన పత్తి విత్తనాలను సేకరించి సాగు చేపడుతున్నారు. గతంలో మండల వ్యాప్తంగా ఐదు పది ఎకరాల్లో మాత్రమే పత్తి పంటను సాగు చేసేవారు. ఈ ఏడాది కాస్త అధికంగా పత్తి సాగుకు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఇతర ఆరుతడి పంటలు సాగుకు రైతులు చర్యలు చేప డుతున్నారు. విత్తనాల సేకరణలో రైతులు నిమగ్న మయ్యారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి రెడ్డయ్యలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను వారు తనిఖీ చేసి విద్యార్థుల హాజరు పట్టిక తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి పై ఆరా తీశారు. ఏ రోజుకు కా రోజు తాజా కూరగాయలు నిత్యవసర సరుకులు ఆకుకూరలు సరఫరా చేసే విధంగా చూడాలని ప్రిన్సిపల్ విజయ్‌కు సూచించారు. పాఠశాల లో నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని తాను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకొచ్చి విద్యార్థులకు శుద్ధినీటి జలాన్ని అందించే విధంగా చూస్తానని వారికి హామీనిచ్చారు. పాఠశాలలో చెడిపోయిన ఫ్యాన్లను వెంటనే మర మ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావడానికి తన సొంత నిధులు వెచ్చిస్తానని తెలిపారు. డార్మెటరీ సౌకర్యం లేదని విద్యార్థులు సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా పాఠశాలలోనే నిర్మాణదశలో ఉండి అసం పూర్తిగా ఉన్న భవనాన్ని వెంటనే వినియోగంలోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పూర్తిచేశాలా చూస్తామన్నారు. క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేసే విధంగా శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌అమీర్, ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి,లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు.



వంటగదిని, కూరగాయలను పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రెడ్డివారిపల్లి గ్రామంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నట్లు రెడ్డివారిపల్లి సర్పంచ్ నూతనకాల్వ రెడ్డెమ్మ నరేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారెప్ప తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని రెడ్డివారిపల్లి పంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష, జగనన్న స్వచ్ఛ సంకల్పంపై గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజలకు, వాలంటీర్లకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. పట్టణాల తరహాలో గ్రామాల లోను ఇంటింటా చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించి, ఎరువులను తయారు చేసి విక్రయించి, సంపదను సృష్టించాలని సూచించారు. ఆ మేరకు గ్రామంలో పర్యటించి ప్రత్యేక పారిశుధ్యా కార్యక్రమాలకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ కార్డు లకు ఆధార్‌ను అనుసంధానం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి ఓటును ఓటర్ లిస్ట్‌లో ఉందో లేదో పరిశీలించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ నూతన కాలవ రెడ్డమ్మ, పంచాయతీ కార్యదర్శులు మారెప్ప, ఎర్రమల్లయ్య నాయుడు, వైసిపి నాయకులు నరేంద్ర రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ రెడ్డెమ్మ

రోడ్డు ప్రమాదాలను నివారించాలి



వాహనదారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ రఘురాం

ప్రజాశక్తి-పుల్లంపేట

వాహనదారులు అప్రమత్తంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చునని ఎస్ఐ రఘురాం వాహనదారులకు తెలిపారు. మంగళవారం కడప-చెన్నై హైవే రోడ్డు మీద ద్విచక్ర వాహనదారులకు, ఆటో వాహనదారులకి రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ప్రమాదాలు నివారించు కోవాలంటే హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగల కుండా ఉండేందుకు హెల్మెట్ ఎంతో సహాయపడుతుందని తద్వారా ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా గాయాలయి త్వరగా కోలుకుండేందుకు అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఈ మధ్యకాలంలో ప్రమాదాలలో మృతి చెందేవారు ఇంచుమించు హెల్మెట్ లేకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా పోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయని దీనిని గుర్తించి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, ఆటో వాహనదారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం: 'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి, జడ్పిచైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలు తెలిపారు. మండల పరిధిలోని హస్తవరం గ్రామ పంచాయతీ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు హస్తవరం మహీంద్రారెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, వైసిపి రాజంపేట మండల అధ్యక్షులు రామ్మోహన్‌నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్‌రాజు, జడ్‌పిటిసి ప్రతినిధి దాసరి పెంచలయ్య, దండు గోపి, సావిత్రి చంద్రనాథ్, శివ ప్రసాద్ రెడ్డి, విజయ నసిం హరాజు, ఉపసర్పంచ్ నరసింహారాజు, రామ్మోహన్‌రాజు, రఘుపతిరాజు, వార్డ్ సభ్యులు సుబ్బ నరసయ్య, కనకయ్య, ఆదినారాయణరాజు, మనోహర్‌రాజు, వెంకటేశ్వర్‌రాజు, వినోద్‌రాజు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ముఖ్య అతిథిగా ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఘురాం తహశీల్దార్ నరసింహకుమార్, విజయ్‌కుమార్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మణికంఠ, ఎంపిటిసి సుబ్బరాయుడు, సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, నలినీకాంత్‌రెడ్డి, ఆర్ .వి రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఒ శేఖర్, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు, సిహెచ్ ఒలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **కలకడ:** మండలంలోని ముడియంవారిపల్లి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి శ్రీదేవిరవికుమార్, సర్పంచ్ బి.శాంతమ్మ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, జడ్‌పిటిసి హారిక, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు శివాజీ, నాగభూషణం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **రామాపురం :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్‌యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. మండలంలోని గువ్వల చెరువులో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వాటి ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్‌కుమార్, జడ్‌పిటిసి సభ్యుడు రమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి హైదర్‌వలీ, ఎస్ఐ కొండారెడ్డి, ఆ గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు వైసిపి పాల్గొన్నారు. **గాలివీడు :** వెలిగల్లు హెల్త్ క్లినిక్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 232 మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ, విఆర్ఒ కృష్ణప్ప, సచివాలసిబ్బంది, వాలంటీర్లు పాల్గొ న్నారు. **కెవిపల్లి:** సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 402 మందికి చికిత్స అందించినట్లు గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్యామల తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సర్పంచ్ నాగలక్ష్మీ, మండల సచివాలయాల కన్వీనర్ సతీష్‌రెడ్డి, పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ యల్లయ్య, మైనార్టీ నాయకులు సైపుల్లా, మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్,ఎంపిడిఒ, వైద్యాధి కారులు, సచివాలయ, అంగ న్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **కలికిరి :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సచివా లయం-2 ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా 358 మంది వ్యాధిగ్రస్తులకు ఏడు రకాల పరీక్షలు నిర్వహించి దానికి సంబం ధించినటువంటి చికిత్సలు చేయించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలి పారు. కార్యక్ర మంలో డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వాలెంటీర్స్, ప్రజలు పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** పేద మధ్య తరగతి కుటుం బాల జగనన్న సురక్ష క్యాంపులు ఎంతో ఉపయో గకరమని మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ అన్నారు. కొత్తపల్లి యూపిహెచ్‌సి నందు ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష క్యాంపును ప్రారంభించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవానలి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజల ఆరోగ్యము మీద డాక్టర్ వైఎస్ఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్య శ్రీ పథకం పెట్టి ప్రజల గుండెల్లో నిలిచారాని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, టిపిఇఒ లక్ష్మి, డిఎంహెచ్ కార్యాలయ నోడల్ అధికారి విష్ణు, వైద్యాధి.కారులు డాక్టర్ మహేశ్వర్‌రాజు, డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ జియాఉల్లా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ఆలయాల నిర్మాణానికి వేతనం వితరణ

ప్రజాశక్తి-పీలేరు

మండలపరిధిలోని వేపులబైలు పంచాయతీ, గాయంవారిపల్లికి చెందిన వైసిపి నాయకులు, మాజీ ఎంపిటిసి గాయం నాగభూషణంరెడ్డి కుమార్తె గాయం నందు ప్రియారెడ్డి తన మొదటి నెల వేతనాన్ని శ్రీఅంకాళమ్మ, శ్రీఆంజనేయ స్వామి ఆలయాల నిర్మాణానికి విరాళంగా అందజేసింది. మంగళవారం నందుప్రియారెడ్డి మాట్లాడుతూ తాను బెంగళూరులో ఓసాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగిగా చేరాలని అన్నారు. ఆలయ నిర్మాణానికి తన మొదటి నెల జీతం విరాళంగా ఇచ్చానని చెప్పారు. తన మొదటి నెల జీతంలో రూ.50 వేలను అమ్మవారి గుడి, 10 వేలు శ్రీఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణాలకు పదివేల రూపాయలను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో దాత తండ్రి గాయం నాగభూషణం రెడ్డి, కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు గాయం కృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.



నెల వేతనాన్ని విరాళంగా ఇస్తున్న ప్రియా రెడ్డి

కాంగ్రెస్‌తోనే ప్రత్యేకహోదా సాధ్యం

పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

వేంపల్లె: రాష్ట్ర విభజన సందర్భంగా అనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నవ్యాంధ్ర ప్రదేశ్‌కు మూడు వరాలు ఇచ్చినట్లు పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేకహోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాకు స్టీల్ ప్లాంట్ ఇచ్చే మూడు వరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ప్రస్తుతం దేశంలోని 10రాష్ట్రాలకు ప్రత్యేకహోదా అమలవుతోందని తెలిపారు. ప్రాంతీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేనకు ప్రత్యేకహోదా ఇచ్చే శక్తి, తెచ్చే శక్తి గానీ లేదన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు.

సమాజంలో అందరూ సమానులే

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా అందరూ సమా నమేనని డాక్టర్ సుచరిత తెలిపారు. మండల పరిధి లోని చిలంకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని స్థానిక పిహెచ్‌సి వైద్యులు సుచరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆడపిల్లను రక్షించండి.. ఆడపిల్లను చదివించండి అని పాఠశాలలోని బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ ఆడపిల్లల సంఖ్య మగ పిల్లలతో సమానంగా లేదని, ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతోందని, ఇలాగే కొనసాగితే సామాజిక అసమానతలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, సిహెచ్ఒ రమాదేవి, సూపర్వైజర్ సుభద్ర పాల్గొన్నారు.



వీరబల్లి : ఫెడరేషన్ క్రీడా పోటీల్లో ఎంపికైన విద్యార్థులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-వీరబల్లి

రాయచోటిలో ఇటీవల జరిగిన అండర్-14, అండర్-17 ఏళ్ల విభాగం స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి 9 మంది ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో సాఫ్ట్‌బాల్ విభాగంలో వెంకటశివకుమార్, సాహుల్, కీర్తిప్రియ, కావ్య ఎన్నికయ్యారు. బేస్‌బాలవిభాగంలో ప్రేమాంజనేయ, సాఫ్ట్‌బాల్ అండర్-14 విభాగంలో రామ్‌చరణ్, నాగేశ్వర, బేస్‌బాల్ 14 ఏళ్ల విభాగంలో వినయ్ కుమార్, రెడ్డిసంజన ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ వేణుమాధవ్‌రాజు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులందరూ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడానికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఎంపికైన విద్యార్థులను, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్‌ను పాఠశాల సిబ్బంది అభినందించారు. **పుల్లంపేట :** ఇటీవల జరిగిన ఎస్‌జిఎఫ్ఐ ఎంపికలో భాగంగా అండర్-19 అండర్-17 బాల్ బ్యాడ్మింటన్, క్రికెట్, వాలీబాల్ మొదలగు పోటీలలో జిల్లాస్థాయి టోర్నమెంట్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి కడప జిల్లా జట్టు తరఫున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహకుమార్, సర్పంచ్ మణికంఠ, ఎంపిటిసి సుబ్బరాయుడు, సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, నలినికాంత్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



పవనన్న ప్రజాపాట నిర్వహిస్తున్న జనసైనికులు

111వ రోజుకు చేరిన పవనన్న ప్రజాబాట

ప్రజాశక్తి-నందలూరు

నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు 111వ రోజు మంగళవారం మండలంలోని గుడిసిల్లు, వెంకట రాజంపేట ,కొమ్మూరు, కోనాపురం, మదనమోహనపురం, ఈడిగపల్లి, గ్రామాల లో పవనన్న ప్రజాబాట నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి తిరిగి జనసేనపార్టీ రూపొందించిన కరపత్రాలను జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో జనసేన పార్టీని ఆదరించండి, మీకు ఏదైనా సమస్య ఉంటే జనసేన పార్టీ అధికారంలోకి రాగానే తీర్చిదిద్దుతాం అని ఆ గ్రామ ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు భాస్కర్ పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు ,చౌడ య్య, కిషోర్, జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి ,తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చొరవ చూపండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని వైయస్ఆర్‌కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ వైయస్ఆర్ కాలనీ, నల్లగుట్ట జెండామాను ప్రాంతంలో 30 కుటుంబాలు 25 సంవత్సరాలుగా నివసిస్తున్నారని ఈ కాలనికి పోవడానికి కనీసం ఇప్పటికి కూడా దారి లేదన్నారు. కాలనీ వాసులకు ప్రమాదవశాత్తూ ఏమైన జరిగిన కనీసం అంబులెన్స్ కూడ రాలేదన్నారు. కాలనీ వాసులకు తాగడానికి నీరుకూడ లేదని, వాటర్ ట్యాంకుతో నీటిని తోలుకోవాలన్న వాటర్ ట్యాంక్ కూడా ఈ ప్రాంతానికి రాదని పేర్కొన్నారు. విద్యుత్ లేకపోవడంతో రాత్రి వేళల్లో విషపురుగులు ఇళ్లలోకి వస్తాయన్నారు. కాలనీ సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ చెర్మన్,డిఇని కలిసి వివరించినట్లు తెలిపారు.

టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ, ఇంగ్లీషు టీచర్లుగా పనిచేస్తున్న షేక్‌ముబారక్ బాషా, పఠాన్ మహమ్మద్‌ఖాన్‌లు కడప, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం వైఎస్ఆర్ కడప జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి వారికి సమాచారం అందింది. ఉపాధ్యాయ వృత్తిలో చిత్తశుద్ధితో పని చేయడంతో పాటు గత అనేక సంవత్సరాలుగా వారి సబ్జెక్టులలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 5న అంతర్జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కడపలోని జడ్పి కార్యాలయంలో రాష్ట్ర మంత్రులు, జడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల చేతుల మీదుగా ముబారక్‌బాషా, మహమ్మద్‌ఖాన్‌లు అవార్డు అందు కోనున్నారు. అవార్డు రావడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్‌రెడ్డి జడ్పి ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ సుబ్బారెడ్డి, పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు.

బాల్య వివాహాలపై సమీక్ష

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ జగన్నాథ్ ఆధ్వర్యంలో బాల్య వివాహలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వ హించారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ జగ న్నాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధక చట్టం ప్రకారం అలాంటి వివా హాలు నిర్వహించినా, ప్రోత్స హించినా, వివా హాలకు హాజరైనా చట్ట ప్రకారం శిక్షార్హులని తెలిపారు. పట్టణ పరిధిలోని మత పెద్దలు వివాహాలు చేసే సమయంలో పెళ్లి కుమారుని వయసు 21, పెళ్లి కుమార్తె వయసు 18 సంవత్సరములు ఉన్నట్లు డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహల నివారణకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపు నిచ్చారు. చిన్న వయసులో పెళ్లి చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. సమావేశంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ పుల్లయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, మెప్మా సిఒ వసంత్, కానిస్టేబుల్ సంజీవ రాయుడు, మహిళా పోలీసులు, శానిటరీ, హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

హెడ్ కానిస్టేబుల్‌పై దాడి

ప్రజాశక్తి-నందలూరు

మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో స్థానిక హెడ్ కానిస్టేబుల్ షామీర్‌బాషాపై దాడి చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంలో నలుగురు వస్తుండగా హెడ్ కానిస్టేబుల్ వారిని ఆపి వాహన పత్రాలు అడగడంతో మద్యం మత్తులో ఉన్న పుత్తా మల్లికార్జున అనే వ్యక్తి హెడ్ కానిస్టేబుల్ పై దాడి చేశాడని చెప్పారు. దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.